
# స్వప్నతీరయుగదుర్భిక్ష

ఊలాపు బాలకేశవులు




ఇందిరా!... బాధగా, బరువుగా పలికింది రామారావు కంఠం.

"ఐ యాం ఎక్స్ ట్రీమ్‌లీ సారీ బావా!... నాకు కాబోయే లైఫ్ పార్ట్‌నర్ గురించి నాకు కొన్ని నిర్దుష్టమైన ఊహాలున్నాయి. ఆ స్థానాన్ని అందుకోబోయే వ్యక్తిలో కొన్ని ప్రత్యేక లక్షణాలను నేను కోరుకొంటున్నాను. ఓ పెద్ద ఆఫీసరుగాని, లేక డబ్బున్నవాడుగాని అయి వుండాలి కనీసం-ఓకారుని మెయింటెన్ చెయ్యగల సామర్థ్యత వుండాలి... డైనమిక్ పర్సనాలిటీ... డాషింగ్ నేచర్—" మౌనంగా వింటూ వుండిపోయాడు రామారావు.

"...మిగిలిన వెలావున్నా నీకువచ్చే మూడు వందల జీతంతో, నా సరదాలను సరిపెట్టుకోలేను... ఓ పట్టుచీర కొనుక్కోడానికైనా చాలని నీ జీతం, పద్దులు వేసుకుంటూ పైసలు లెక్కపెట్టుకుంటూ గడిపే ఆ లోటు బడ్జెట్ జీవితాన్ని నేను భరించలేను."

రామారావు తల వాలి పోయింది.

"నిర్మొహమాటంగా చెబుతున్నందుకు నీకు బాధ కలుగవచ్చు. కాని ఒక రాంగ్ స్టెప్ తీసుకొని జీవితాంతం నేను బాధ పడలేను... అందుకే నా భావాలను, నా ఆశయాలనూ నిర్భయంగా నీ ముందు బయట పెట్టాను. నీ గురించి నే నెప్పుడూ ఆలోచించలేదు. సో... నా గురించి నీవు ఎటువంటి ఆశలు పెంచుకోవద్దు. లాక్మో కేలమిన్ బుగ్గలపై సున్నితంగా రుద్దుకుంటూ అంది ఇందిర.

రామారావు మనసు పలిగి గుండెలు పగిలాయి.

ఇందిర మొహంలోకి పిచ్చిగా చూస్తూ వుండిపోయాడు.

కూతురు మాటలను తలుపు చాటునుండి వింటున్న సుందరమ్మ అరికాలినుంట నెత్తి కెక్కి వినురుగా బయటికి వచ్చింది.

"ఏమిటే... అంత బరితెగించిన... ..."

"అమ్మా!... బొమ్మల పెళ్ళిళ్ళు చెయ్య

టానికి ఇది బి సి. కాదు. మనిషి పక్షిలా చంద్రమండలానికి ఎగురుతున్న ఆధునిక యుగం. నేనూ మనిషినే. నాకూ వ్యక్తిత్వం వుంది నాకూ కొన్ని ఆశలూ, ఆశయాలూ వున్నాయి. నాకు నచ్చనివ్యక్తితో నా జీవితాన్ని ముడి పెట్టుకొని, శాశ్వతంగా ఆ ముళ్ళ పొదలో నుగ్గిలేను. ఇంతకంటే వివరించేమీ చెప్పలేను" గబగబా అనేసి విసురుగా బయటకు దూసుకుపోయింది ఇందిర.

* * *

"లైసెన్స్ లేకుండా కారు నడపడం చట్టవిరుద్ధం" అంది ఇందిర నవ్వుతూ, జారిన పమిటను సర్దుకోకుండానే

"అందుకే లైసెన్స్ యివ్వమని అడుగుతూంట..."

"నన్నడిగితే ఏం లాభం? మీ నాన్నగారి నడుగు"

కొద్దిసేపు మౌనంగా వుండిపోయాడు భాస్కరం

"ఇందూ"

"ఊ."

"మా నాన్నగారు ఒప్పుకోరు"

"ఏం ?"

"మా మామయ్య కూతురుంది. చిన్నప్పట్నుంచీ దాన్ని నాకే చేయాలని అనుకుంటున్నారు"

"ఆ పిల్ల నచ్చలేదని చెప్పు."

"నచ్చలేదని చెబితే, నీ ప్రవర్తన నచ్చలేదు కాబట్టి ఇట్నుంచి దయచెయ్యమంటారు"

"ఆస్తిలో నీ వాటా పంచి యిచ్చెయ్యమను"

"అయ్యబాబోయ్" అన్నాడు భాస్కరం కంగారుగా.

"ఏం ?"

"మా నాన్నగారెవరో తెలుసా ?"

"ఎవరేం ?"

"రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్..."

"అయితే..."

"ఎంత స్ట్రిక్ట్ డిసిప్లిన్ మెయింటెయిన్ చేసేవారో, అంత పిచ్చి కోపాన్ని కూడా చూపిస్తారు."

"అయితే అడుగలేనంటావ్..."

"నీకోసం ఏమైనా చేయగలను. అడుగగలను కానీ దానికి వారు ఏం సమాధానం ఇస్తారో నీకు చెప్పడానికి నేనుండను."

ఇందిర లాన్‌మీద గడ్డిని లాగుతూ ఆలోచిస్తూంది.

"ఇందూ. ఇంట్లోంచి ఏడెనిమిది వేలు తీసుకొచ్చేస్తాను. ఎక్కడికైనా వెళ్ళిపోదాం"

"వెళ్ళి...?"

"దానితో ఏదైనా బిజినెస్ చేస్తాను. దానిమీద మనిద్దరం బ్రతకలేకపోము."

పకపకా నవ్వింది ఇందిర.

ఆ నవ్వులో హేళన కనిపిస్తున్నా, ఆ నవ్వుతూన్న ఇందిర మొహం చాలా అందంగా కనిపించింది భాస్కరానికి.

నవ్వుతున్నప్పుడు బుగ్గల మీద పడుతున్న అందమైన సొట్టల్ని చూస్తూ తన్మయత్వంలో మునిగిపోయాడు.

"ఏడువేలతో బిజినెస్. సరే. ఒకవేళ బిజినెస్‌లో లాస్ వస్తే."

"రిక్షా తొక్కయినా నిన్ను పోషించుకుంటాను" ఆవేశంగా అన్నాడు భాస్కరం.

"సారీ భాస్కర్ ! నాకోసం రిక్షా తొక్కే హీన స్థితికి దిగజారడానికి నీవు సిద్ధపడ్డా, రిక్షావాడి భార్య స్థానంలోకి నేను దిగజారలేను పైగా తండ్రికి భయపడి పారిపోయే పిరికివాడితో కలిసి నేనేం సుఖపడగలను" చేతిలోని గడ్డిపరకల్ని విసిరేస్తూ పైకి లేచింది ఇందిర.

అందమైన ఆమె విగ్రహాన్ని చూస్తూ వుండిపోయాడు భాస్కరం — బరువెక్కిన గుండెలతో. * * *

చూపినవారిని మధురలోకాలకు తీసుకొనిపోతున్న అపూర్వశిల్పాలవి. ఆశిల్పాల్లో ఇందిర రూపం ప్రతిఫలిస్తోంది.. తన సౌందర్యంతో రూపులు దిద్దుకొన్న శిల్పాలను ఒళ్ళు మరచి చూస్తూండి పోయింది ఇందిర.

"ఇవి కేవలం నేను చెక్కిన చైతన్య రహితమైన బొమ్మలు మాత్రమే...సజీవంగా కదలాడుతున్న నీ అందం ముందు ఇవన్నీ దిగదుడుపే. నీ సజీవ సౌందర్యాన్ని నా కనుల ముందు నిలుపుకుంటే యింతకంటే వెయ్యిరెట్లు చైతన్యవంతమైన సుందర కళాఖండాలను సృష్టించగలను. కళామతల్లికి కొంగ్రొత్త నీరాజనాలర్పించగలను. నాకా అవకాశాన్ని కలుగజేయమని నిన్ను కోరుకొంటున్నాను... ఇందూ! శిల్పజగత్తులో నీపేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేస్తాను" ఆవేశంగా అన్నాడు రాజా.

ఇందిర దీక్షగా ప్రకృతి కన్యలోని అందాలు చూస్తూంది.

"నీ అభిప్రాయాన్ని తెలుపు ఇందిరా"


"రాజా..." గంభీరంగా పలికింది ఇందిర కంఠం.


ఆశగా చూశాడు రాజా.

"శిలలో అద్భుత కళానైపుణ్యం వుంది... నీవు చాలా గొప్ప శిల్పివి...కాని..."

ఆత్రంగా చూశాడు రాజా ఇందిర వేపు.

"కళ కోరికలు తీర్చదు..."






దిన
ఆంధ్రపత్రికలో
ప్రతి
క

* నారీ దృక్పథం
* డాక్టరు కబుర్లు
* గ్రంథ సమీక్షలు
* రామాయణం
* శ్రీకృష్ణ భాగవతం

చదవండి!

# రవి కళాశాల

## బ్రాడీపేట, గుంటూరు-2.

గత 25 సంవత్సరముల నుండి విద్యాబోధనలో క్రమశిక్షణ. మంచి ఫలితాలతో సంచలనం కలిగించిన సంస్థ.

మా లేబరేటరీ, లైబ్రరీ ఎన్నో అనుబంధ కళాశాలలకన్న పెద్దవి. 10 హాస్టల్సు కలవు. ఇంగ్లీషు, తెలుగు మీడియములలో శిక్షణ.

సమ్మెలు, ఆందోళనలు, ట్యూషన్సు లేకుండా తాపీగా చదువు సాగాలంటే? ర్యాంకర్లు కావాలంటే? గుర్తుంచుకోనండి.

ప్రతి క్లాసులోనూ సీట్లు పరిమితం. 8, 9, 10, మెట్రిక్, ఇంటర్ క్లాసులకు శిక్షణ. జూన్ 20వ తేదీన ప్రవేశపరీక్ష వుండును.

ఒకే దండ్రులు. విద్యార్థుల కోరికపై ఆగస్టులో జరుగు బ్యాంకు పరీక్షలకు శిక్షణ ఏర్పాటు చేయబడినది.

జూలై 1 నుండి క్లాసులు జరుగును.
వివరములకు ఒక కార్డు వ్రాయండి.

**C. V. N. ధన్. MA.,**
డైరెక్టర్.

N B పోస్టు గ్రాడ్యుయేట్సు, గ్రాడ్యుయేటు ట్రెయిన్డుటీచర్లు, వార్డెన్లు కావలెను. సామర్థ్యాన్నిబట్టి జీతం. స్వయముగా జూన్ 20 న కలవండి.

Svuarna.


# పొద్దు తిరుగుడు పువ్వు

ఆశ్చర్యపోయాడు రాజా ... వింతగా చూశాడు.

"నిజం రాజా...! నీ చేతి సుతి తో వ్యక్తుల్ని సృష్టించగలవు...కాని... నీ భార్యా పిల్లలతో ఆ స్వర్గంలో నివసించలేవు. కోటీశ్వరుల్ని - మహారాజుల్ని తన కలంతో సృష్టించగలడు రచయిత. కానీ, తాను కోటీశ్వరుడు కాలేడు. ఇంపాలా కారులో ప్రయాణాన్ని రసవత్తరంగా వర్ణించగలడు కానీ, ఆకలితో అలమటించే తన పిల్లవాడికి పెప్పరమెంటు పొలము కొనే తహతు కూడా లేకపోవచ్చు ఆ రచయితకు నీ కళా కౌశలంతో అనేకం సృష్టించగలవు కానీ, అవన్నీ ప్రాణంలేని బొమ్మలు!"

ఆశ్చర్యంగా వింటున్నాడు రాజా, ఇందిర మాటలను.

"అద్భుత కళాఖండాల్ని వేలూ, లక్షలూ పోసి కొనే మహారాజులూ, కళాభిమానులూ, రసహృదయులూ లేరు ఇప్పుడు. అర్ధరూపాయి పెడితే అందమైన మట్టి బొమ్మలు దొరుకుతున్న రోజులివి. ప్రకృతిని యథాతథంగా ముద్రించి పేపర్ మెంట్సు పై అమ్ముకుంటున్న కాలం యిది.

నీవు సృష్టిస్తున్న అద్భుత శిల్పాలను చూసి ఆనందిస్తారేతప్ప, వాటికి అంతులేని విలువకట్టి కొనేవారు లేరు. నీ ఉలినుండి వెలువడే అందమైన శిల్పాలను చూసి నేను ఆనందించగలను గానీ, అనుభవించలేను. సుఖించలేను. నీవు ఎన్ని అపూర్వశిల్పాలను సృష్టించినా, తెల్లవారగానే తిండికి అల్లాడుకునే జీవితాన్ని నేను కోరుకోను ... అయామ్ సో సారీ...రాజా..."

రాజా కన్నుల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

అవి కన్నీళ్ళో, లేక గుండెలు బద్దలై బయటకు చిమ్మిన రక్తమో రాజాకొక్కడికే తెలుసు

*  *  *

"టుమారో ఈజ్ మై బర్త్‌డే" అంది ఇందిర నవ్వుతూ.

"పోయిన నెలేగా బర్త్‌డే పార్టీ చేశావ్" అన్నాడు కృష్ణమూర్తి ఇందిర కళ్ళవంక చూస్తూ.

"అది నా స్కూలు రికార్డ్సు ప్రకారం

SEX HOSPITAL

సెక్సు హాస్పిటల్

హెడ్ క్వార్టర్స్: ఫోన్: 63753.
డా॥ ఎ.పూర్ణచంద్రరావు
N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.
సెక్సు స్పెషలిష్టు
గవర్నరుపేట
మ్యూజియం రోడ్డు
విజయవాడ-2.



బ్రాంచి:
డా॥ ఎ.వి.రమణ B.A.M.S.,
సెక్సు స్పెషలిష్టు
అజంతా హోటల్ ఎదుట
గోదావరి స్టేషన్ దగ్గర
కోటగుమ్మం
రాజమండ్రి-1.




దురభ్యాసాలకు లోనై దాంపత్య జీవితం అనుభవించలేనివారు
వెంటనే సంప్రదించండి
సుఖవ్యాధులకు ప్రత్యేకచికిత్స * స్త్రీల వ్యాధులకు మా ప్రత్యేకత
సంతానం లేనివారికి సంతానం కలుగును



Elektro

India's only ALUMINIUM body Air Coolers with laminated top
Rust-proof Uncrackable
Fitted with 2 AUE Motors



Authorised Main Stockist for Coastal Andhra:

RAJKAMALS

(గృహోపకరణములకు పెట్టింది పేరు)
జైహింద్ టాకీసు రోడ్, బకింగ్‌హామ్‌పేట పోస్టాఫీస్ దగ్గర,
విజయవాడ-2.
ఫోన్స్: ఆఫీసు: 63959, ఇం: 73515.


## ప్రొద్దు తిరుగుడు పువ్వు

కానీ నా అసలు పుట్టినరోజు రేపే" అంది కిలకిలా నవ్వుతూ.

విరజాజులు విరగబూచినంత అందంగా వుందా నవ్వు.

తన్మయత్వంతో చూస్తూ వుండి పోయాడు కృష్ణమూర్తి.

"రేపు నా పుట్టినరోజు కానుకగా ఏమిస్తావ్ ?"

కృష్ణమూర్తి నుదుటి మీద అల్లరి చేస్తున్న ఉంగరాల జుత్తును సున్నితంగా లాగుతూ అంది ఇందిర.

"నా హృదయం"

"అదెప్పుడో ఇచ్చేశావుగా నాకు"

"మరి మొన్ననేగా డైమండ్ నెక్లెస్ ఇచ్చాను"

"అది సరే"

"ఇందూ"

ఏమిటన్నట్లు చూసింది ఇందిర, విశాలమైన కాటుక కళ్లను ఇంకా విశాలం చేస్తూ!

ఆ కళ్లలోని అయస్కాంతం వంటి ఆకర్షణకు ముగ్ధుడైపోయాడు కృష్ణమూర్తి. చెప్పాలనుకున్నది చెప్పలేకపోయాడు. ఇందిర కళ్లలోకి మైమరచి చూస్తూ వుండి పోయాడు.

"ఏమిటో చెప్పు మూర్తీ"

"పొద్దుట మా నాన్నగారితో పోట్లాడా"

"ఏం ?"

"నీ కోసమే..."

"అంటే..."

"నాకు లక్షరూపాయల కట్నంతో పిల్లనిస్తామని వచ్చారట. ఆ అమ్మాయిని చూసి రమ్మన్నారు నాన్నగారు"

"నువ్వేమన్నావ్...?"

"మన విషయం చెప్పాను. నిన్ను తప్ప ఇంకెవరినీ చేసుకోనన్నాను."

"వారేమన్నారు?"

"కోపంతో మండిపడి పెద్ద పెద్ద కేకలేశారు. కొట్టినంత పని చేశారు. ఇదంతా నా స్వార్జితం. దీనిలో నీకు చిల్లిగవ్వకూడా దక్కదు. ఈ పది లక్షల ఆస్తినీ ఆడపిల్లలకూ, దాన ధర్మాలకు రాసేస్తాను. ఈ ఇంట్లో నీకు స్థానం వుండదు అన్నారు."

తలవంచుకొని మౌనంగా వుండిపోయింది ఇందిర.

"ఆ ఇంటో నాకు స్థానం లేకపోయినా నీ హృదయంలో స్థానం వుంటే చాలు ఇందూ! నాకా ఆస్తి అక్కర్లేదు. అంతస్తూ అక్కర్లేదు నువ్వుంటే చాలు. నీ కోసం నేటి నైనా వదిలేసాను. నీవు లేకుండా వుండ లేను" వుద్వేగంగా అన్నాడు కృష్ణమూర్తి.

"మరి యిప్పుడెలా..."

"మనం ఎక్కడికైనా వెళ్ళిపోదాం. పవిత్ర ప్రేమ విలువ తెలియని యీ మనుష్యుల నుంచి, జాలిలేని ఈ కిరాతకుల నుంచి-డబ్బుకోసం ఘోరాలు చేసే ఈ నీచుల మధ్య నుంచీ దూరంగా, వీరి నీడ కూడా పడని సుదూర తీరాలకు వెళ్ళిపోదాం. ప్రేమ మయమైన ఓ నవలోకాన్ని సృష్టిద్దాం" ఆవేశంగా అన్నాడు.

ఆ వేశం చూసిన ఇందిరకు నవ్వొచ్చింది.

"వెళ్ళి ఏంచేద్దాం ?" నవ్వుతూ అంది.

దీనికి సమాధానం దొరకలేదు కృష్ణమూర్తికి-

"ఎలా బ్రతుకుతాం ? ..." తిరిగి అంది ఇందిర.

"ప్రపంచంలో ఎన్నో కోట్లమంది బ్రతుకుతున్నారు. మనిద్దరం బ్రతకలేక పోతామా ?"

"నిజమే. కాని వాస్తవమంటే కలలుకాదు: జీవిత మంటే కవిత్వమూ కాదు. ప్రపంచంలో ఇన్నికోట్లమంది బతుకుతున్నారు నిజమే. కాని బతికలేక చావలేక రోజూ కొన్ని లక్షలమంది చస్తూ-ఉండి బ్రతుకుతున్నారు, ఇదే ప్రపంచంలో అగర్భ శ్రీమంతుడివి. నీకివన్నీ తెలియకపోవచ్చు!"

"నిన్ను పస్తు పడుకోబెడతాననే భయం నీ కక్కర్లేదు. నాలో ఆఖరి రక్తపుబొట్టు నేలకారేవరకూ కూలిపని చేసైనా నిన్ను పోషించగలను."

"నాకోసం నీ వంతటి త్యాగం చేయ గలవు. నాకు తెలుసు. కాని నీ కోసం కూలి వాడి భార్యగా బ్రతకలేను. నా జీవితాన్ని త్యాగం చెయ్యలేను."

చురకత్తితో పొడిచినట్టయింది కృష్ణమూర్తి గుండెల్లో. నిశ్చేష్టుడై పోయాడు

"ఇందూ" అన్నాడు బాధగా.

"సారీ-గుడ్‌బై"

* *

ఎన్ని అద్భుతాలు జరిగినా, యింకెన్ని ఘోరాలు జరుగుతున్నా, ఎందరు నవ్వుతున్నా యింకెందరు ఏడుస్తున్నా నిర్విరామంగా నిర్విరామంగా కాలచక్రం తిరిగిపోతూ నేవుంది.

ఎన్నో వసంతాలు వస్తున్నాయి. పోతున్నాయి.

ఎన్నో చెట్లు ఆకులు రాలుస్తున్నాయి. తిరిగి కొత్త చిగుళ్ళు తొడుగుకుంటున్నాయి.

మొగ్గలు పువ్వులుగా, పువ్వుల పిందెలుగా, పిందెలు కాయలుగా, కాయలు చెట్లుగా మారుతూనే వున్నాయి.

చస్తున్నారు, పుడుతున్నారు పుట్టినవారు వికసిస్తున్నారు. వికసిస్తూ - యౌవనంలో వుంటూ - చివరికి ముదుసలులై కాలగర్భంలో కలిసిపోతున్నారు.

ఇప్పుడు -

రామారావు ఐ.ఏ.యస్ ఆఫీసరు. రెండువేల రూపాయల జీతంతో, అందమైన భార్యతో - కారుతో, ముద్దులొలికే ముగ్గురు పిల్లలతో ముచ్చటగా కాలం గడుపు తున్నాడు.

మరదలిని పెళ్ళి చేసుకున్న భాస్కరం, చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఎయిర్‌కండిషన్డ్ గదులో యింద్రలోకాన్ని చూస్తున్నాడు.

ఇందిర, రాజాలో గుర్తించలేని విలువను "లండన్ ఆర్ట్స్ గ్యాలరీ" వారు గుర్తించారు. అతని "స్వర్ణలత" శిల్పానికి ఫస్ట్ ప్రైజ్ వచ్చింది. రెండు వేల డాలర్ల పారితోషికంతో పాటు ఆదేశాన్ని సందర్శించ వలసిందని ఆహ్వానాన్ని కూడా పంపారు.

లక్షరూపాయిల కట్నం తీసుకొని పెళ్ళి చేసుకున్న కృష్ణమూర్తి - యిపుడో పెద్ద బిజినెస్ మాగ్నెట్‌గా లక్షలు గడిస్తున్నాడు. ఆనందంగా కారుల్లో తిరుగుతున్నాడు.

కూతురు జీవితంలో వసంతాన్ని చూడక ముందే కళ్ళు మూసింది సుందరమ్మ. కానీ.. ఇందిర జీవితం మారలేదు ఇందిర కోరుకున్న వసంతుడు ఇందిర జీవితంలోకి అడుగు పెట్టలేదు.

ఒంటరి జీవితంలోని బరువును మోస్తూ, మనశ్శాంతికి ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా చేరింది.

ఇందిర ఒక ప్రొద్దుతిరుగుడు పువ్వు!

ప్రొద్దు తిరుగుడు పువ్వు చాలా అందంగా, ఆకర్షణీయంగా వుంటుంది. చూసేవారి కళ్ళను ఆకట్టుకొనే అందం, ఆకర్షణ దానికి వున్నా, సహజంగా పుష్పానికి వుండాల్సిన సౌరభం దానిలో లేదు. అది వాసన లేని పువ్వు. ఎందుకూ పనికిరాదు. పూజకు గానీ, అలంకరణకు గానీ అది ఉపయోగపడదు. ఎంతసేపూ సూర్యుడు ఎటువుంటే, అటు తిరుగుతుంటుంది. అది దాని లక్షణం.

దానిలాగే ఇందిర కూడా అందమైనది. కానీ ఇందిరలో హృదయంలేదు. అది సూర్యుని వేపు ఎలా తిరుగుతుంటుందో అలానే ఇందిర మనసుకూడా డబ్బూ, జల్సాలవైపూ తిరుగుతూ నేవుంటుంది.

